ప్రజాశక్తి
మంగళవారం 19 నవంబర్ 2024
5
కర్నూలు

డ్రోన్ కెమెరాల పనితీరు సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న ఎస్‌పి బిందు మాధవ్

పశ్చిమ ప్రాంత వ్యధను తీర్చేది 'వేదవతి'

- రిజర్వాయర్ సాధనకు 20న ధర్నా
- రౌండ్ టేబుల్ సమావేశంలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నిర్ణయం
- ఈ బడ్జెట్‌లోనే నిధులు కేటాయించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆలూరు

పశ్చిమ ప్రాంత ప్రజల వ్యధను తీర్చే వేదవతి రిజర్వాయర్‌ను పాలకులు పట్టించుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు కోరారు. ఆలూరు నియోజకవర్గ ప్రజల ప్రాణ వాయువు వేదవతి రిజర్వాయర్ నిర్మాణం సాధన కోసం ఆలూరులో ఈనెల 20న నిర్వహించే రాస్తారోకోను, ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి కోరారు. సోమవారం ఆలూరు జ్యోతిబసు భవన్‌లో సిపిఎం ఆధ్వర్యంలో మండల కార్యదర్శి షాకీర్ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలకు తాగు, సాగు నీరు అందించేందుకు 8 టిఎంసిలతో వేదవతి రిజర్వాయర్ నిర్మిస్తే ఈ ప్రాంతం శాశ్యశామలం అవుతుందని సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు, పాదయాత్రలు, ధర్నాలు చేపట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లితే 2018లో వేదవతి రిజర్వాయర్‌ను చేపడతామని కోడుమూరులో చంద్రబాబు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారన్నారు. దాదాపుగా రూ.19 వందల కోట్లు సరిపోతుందని బడ్జెట్ అంచనా వేశారన్నారు. 2019 తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం రీ టెండరింగ్ పేరుతో నిధులు కేటాయించి పనులు చేపట్టిన అర్ధాంతరంగా నిధులు మళ్ళించి నిర్మాణపనులు ఆగిపోయేలా చేసిందన్నారు. టిడిపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చినా ఆలూరు నియోజకవర్గం వైపు కన్నెత్తి చూడలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. నీరు లేని అభివృద్ధి దేనికోసమని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్‌లో వేదవతి, నగరడోన రిజర్వాయర్లకు నిధులు కేటాయంచక పోవడం బాధాకరమన్నారు. వేదవతి రిజర్వాయర్ నిర్మాణానికి 2024-25 బడ్జెట్లో రూ.500 కోట్లు నిధులు కేటాయించి 8 టిఎంసిల సామర్ధ్యంతో రిజర్వాయర్లు నిర్మించాలన్నారు. వేదవతి ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయే రైతులకు ఎకరాకు రూ.20 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని, కరువు, వలసల నుండి ఆలూరు నియోజవర్గాన్ని కాపాడాలని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్.రాధకృష్ణ, సిపిఐ తాలూకా నాయకులు భూపేష్ , కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ, బిఎస్‌పి తాలూకా ఇంచార్జ్ రామలింగ, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ తాలూకా కార్యదర్శి మునిస్వామి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం సస్య శ్యామలం కావాలంటే అది కేవలం వేదవతి ప్రాజెక్టుతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుతం బడ్జెట్లో ఒక్క పైస కూడా కేటాయించకపోవడం ఈ ప్రాంత అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వ ఎంత చిత్తశుద్ధి ఏంటో తెలుస్తుందన్నారు. ఆలూరు నుంచి గెలిచిన వైసిపి ఎమ్మెల్యే అసెంబ్లీకి వెళ్లి ఆలూరు నియోజకవర్గం సమస్యలను అసెంబ్లీలో చర్చించకపోవడం నియోజవర్గ ప్రజలు చేసుకున్న దురదృష్టం అన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా, ప్రజాసంఘాలు కలసి వేదవతి ప్రాజెక్టు సాధన కోసం రిజర్వాయర్‌కు నిధులు కేటాయించి నిర్మాణ పనులు చేపట్టి నియోజకవర్గ ప్రజలను ఆదుకొవాలన్నారు. నవంబర్ 20న వేదవతి రిజర్వాయర్ సాధన కమిటీ అధ్వర్యంలో చేపట్టే రాస్తారోకోలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం నాయకులు హనుమంతు, కెపి. నారాయణ స్వామి, వెంకటేశులు, క్రిష్ణ, కాంగ్రెస్ నాయకులు లక్ష్మన్న, రామాంజినేయులు, గోవిందు, అమానుల్లా, నవ్యంధ్ర ఎంఆర్‌పిఎస్ డివిజన్ అధ్యక్షులు గూళ్యం ఎల్లప్ప, తాలూకా అధ్యక్షులు కత్తి రామాంజనేయులు, రైతు సంఘం నాయకులు ఈరన్న, సిఐటియు నాయకులు నాగరాజు, విఠల్, పరమేష్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మైన తదితరులు పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి

సాంకేతిక పరిజ్ఞానం అవసరం

- డ్రోన్ టెక్నాలజీపై పోలీసుల శిక్షణలో ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు పోలీసులు టెక్నాలజీ పై అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎస్‌పి జి. బిందుమాధవ్ తెలిపారు. డ్రోన్ కెమెరాలు ఎగురవేసి ఉపయోగించే పనితీరు సామర్థ్యాన్ని జిల్లా ఎస్‌పి స్వయంగా పరిశీలించారు. సోమవారం కర్నూలు, దిన్నేదేవరపాడు దగ్గర గల జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో డ్రోన్ టెక్నాలజీ పై , సైబర్ నేరాల టెక్నాలజీ పై 2 రోజుల పాటు 21 మంది పోలీసులకు శిక్షణ నిర్వహించారు. డ్రోన్ టెక్నాలజీ , సైబర్ నేరాల టెక్నాలజీ పై శిక్షణ తీసుకుంటున్న పోలీసులతో సమావేశమై మాట్లాడారు. రాబోయే రోజుల్లో కర్నూలు జిల్లా వ్యాప్తంగా 150 మందిని డ్రోన్ ఆపరేటర్స్ గా తీర్చిదిద్దే విధంగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇందులో భాగంగా ఈరోజు జిల్లా పోలీసు శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేశామన్నారు. జన సముహాం, ఊరేగింపులు, పండుగలు, పగలు గస్తీ , ఉత్సవాలలో డ్రోన్ కెమెరా టెక్నాలజీని అందు బాటులోకి తెచ్చామన్నారు. శాంతి భద్రతలు కాపాడడంలో డ్రోన్ కెమెరాల వినియోగం చాలా కీలకంగా చేస్తామన్నారు. సైబర్ నేరాల కట్టడికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక చేపడుతున్నా మన్నారు. డ్రోన్ టెక్నాలజీ, డ్రోన్ కెమెరాలను ఎగురవేసే సామర్థ్యంలో జిల్లా పోలీసులను నిష్ణాతులను చేసే ఉద్దేశ్యంతో ఈ శిక్షణ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రతి పోలీసు స్టేషన్‌లో నలుగురికి తక్కువ కాకుండా డ్రోన్ ఎగురవేసే సామర్థ్యాన్ని, డ్రోన్ టెక్నాలజీ పై అవగాహన తెచ్చేవిధంగా వారిని తీర్చిదిద్దుతామన్నారు. సిఐలు ప్రసాద్, అబ్దుల్ గౌస్, డిటిసి సిఐ గౌతమి, సైబర్ ల్యాబ్ సిఐ వేణుగోపాల్, టెక్నికల్ టీం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఇప్పటికైనా 'ఆశ' నెరవేరేనా

- ఒప్పంద జిఒలను విడుదల చేయాలి - కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి
- సంక్షేమ పథకాలు అమలు చేయాలి
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డి.గౌస్ దేశాయ్ - కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్లు ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఆశావర్కర్ల డిమాండ్ల పరిష్కారానికి గతంలో అధికారులు చేసుకున్న ఒప్పందాలకు సంబంధించిన జిఒలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డి.గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26000 చెల్లించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా వారికి అమలు అయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం సమీపంలో ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదుట కూడా ఆందోళన నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి యూనియన్ ప్రతినిధి బృందం కలిసి నితిపత్రం సమర్పించారు. ఆశావర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు ఈశ్వరిభాయ్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.గౌస్ దేశాయ్ శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి. నిర్మల , ఆశ వర్కర్లు యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జె.నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శివలక్ష్మి సిఐటియు ఓల్డ్ సిటీ న్యూ సిటీ కార్యదర్శులు విజయ్ నరసింహులు పాల్గొన్నారు. డి.గౌస్ దేశాయ్ పి.నిర్మల, జె.నాగేశ్వరరావు లు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా ఆశా వర్కర్ల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. గతంలో అధికారులు ఆశా వర్కర్ల సమస్యలకు సంబంధించి ఒప్పందాలు చేసుకున్నారని, ఆచరణలో మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వమైనా వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటుందేమోనని ఆశలు పెట్టుకున్న పట్టించుకోవడం లేదన్నారు. ఆశావర్కర్లతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటుందని, కనీస వేతనాలు చెల్లించడం లేదన్నారు. సంక్షేమ పథకాలు కూడా అమలుకు నోచుకో పోవడంతో కుటుంబాలను పోషించుకోవడం భారంగా మారిందన్నారు. ఆశా వర్కర్లపై పని భారం కూడా పెరిగిందన్నారు. సర్వేల పేరుతో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. అందుకే పని భారాన్ని తగ్గించాలన్నారు. రిటైర్మెంట్‌ను కూడా 62 సంవత్సరాలకు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలను చేపడతామని హెచ్చరించారు. సిఐటియు నాయకులు మోహన్,మధు,ఈరన్న,మహమూద్, కుమార్‌తో పాటు ఆశ వర్కర్లు యూనియన్ నాయకులు జ్యోతి, సువేదా, రమీజాబీ, అనిత, కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డి.గౌస్ దేశాయ్

సమానత్వాన్ని బోధించిన కనకదాసు కీర్తనలు

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

తన కీర్తనల ద్వారా భక్తి తత్వాన్ని, సామాజిక సమానత్వాన్ని బోధించిన గొప్ప తత్వ వేత్త భక్త కనకదాసు అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష పేర్కొన్నారు. సోమవారం భక్త కనకదాసు జయంతోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ , జిల్లా వెనుకబడిన తరగతుల సహకార సంఘం లిమిటెడ్ అధ్వర్యంలో బిసి సంక్షేమ భవన్‌లో భక్త కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులు అర్పించారు. అనంతరం జిల్లాపరిషత్ మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. భక్త కనకదాసు 1509లో జన్మించి 1609 వరకు జీవించారన్నారు. సైన్యంలో కూడా పనిచేసి యుద్ధంలో గాయపడి, తదుపరి భక్తి మార్గంలోకి వెళ్లారన్నారు. ఎన్నో కీర్తనలను, రచనలను సమాజానికి అందించిన తత్వవేత్త భక్త కనకదాసు అని కలెక్టర్ కొనియాడారు. భక్త కనకదాసు కృష్ణ భక్తుడని, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో గొప్ప వ్యక్తిగా పేరొందారన్నారు. ఉడిపిలోని ఆలయంలోనికి ప్రవేశించడానికి అనుమతించక పోవడంతో దేవాలయానికి ఉన్న కిటికి ద్వారానే దర్శించుకుని అక్కడే కూర్చుని కీర్తనలు పాడుతూ దేవుడిని ప్రార్థించిన పరమ భక్తుడు భక్త కనకదాసు అన్నారు. ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఫంక్షన్‌గా నిర్వహిస్తోం దన్నారు. 417 ఏళ్ల తర్వాత కూడా భక్తకనకదాసు జయంతిని ఇప్పటికీ మనం నిర్వహించుకుంటున్నా మంటే ఆయన నుంచి నేర్చుకోవలసింది చాలా ఉందని కలెక్టర్ తెలిపారు. సమాజంలో ఎలా నడుచుకోవాలి, సమస్యలపట్ల ఎలా స్పందించాలి, భక్తి తత్వం తదితర అంశాలన్నీ ఆయన ద్వారా నేర్చుకోవలసిన అంశాలని కలెక్టర్ వివరించారు . వివిధ సంఘాల నాయకులు, కార్పొరేషన్ల డైరెక్టర్ల వినతుల మేరకు గొర్రెలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామన్నారు. కర్నూలు నగరం వై జంక్షన్‌లో భక్త కనకదాసు విగ్రహం ఏర్పాటు, మాదాసి కురువ కులాల వారికి కుల ధ్రువీకరణ పత్రాల అంశాలపై కూడా తగిన చర్యలు తీసు కుంటామని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో గొర్రెలకు నీటి కుంటలు ఏర్పాటు గురించి కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఎన్‌ఆర్ఇజిఎస్ కింద నీటి కుంటలు ఏర్పాటు చేశామని, ప్రస్తుతం నీటి కుంటలు లేకపోతే, వాటిని ఏర్పాటు చేయించే దిశగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని కలెక్టర్ తెలిపారు. సమస్యలన్నింటికై పరిష్కారం కారం దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. వెనకబడిన తరగతుల వారి క్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బిసి హాస్టల్స్ , స్కాలర్షిప్స్ మంజూరు, తదితర అన్ని ప్రయోజనాలు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటలక్ష్మమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిసి సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారను. వాటన్నిటిని బిసి సామాజిక వర్గం వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట రాముడు, బిసి సంఘం జనరల్ సెక్రెటరీ నక్కమిట్టల శ్రీనివాసులు, వివిధ కుల సంఘాల డైరెక్టర్లు, చైర్మన్లు, నాయకులు పాల్గొన్నారు.

కనక దాసు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు లర్పిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

ఉల్లిగడ్డల లారీ బోల్తా...

15 లక్షలు నష్టం

ప్రజాశక్తి- పత్తికొండ

ఆరుకాలం కష్టించి పండించిన ఉల్లిపంట నష్టం వాటిల్లడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. పత్తికొండ మండలం హోసూరు గ్రామానికి చెందిన రైతులు మాలకొండ రంగస్వామి, కురువ బీరప్ప, గజ్జి పులికొండ ఉల్లి పంటను లారీలో 450 ప్యాకెట్లు తాడేపల్లి గూడెంలో అమ్ముకోవడానికి వెళ్తూ సోమవారం ఉదయం నంద్యాల జిల్లా దోర్నాల చెక్ పోస్ట్ దగ్గర వాహనం అదుపుతప్పడంతో బోల్తా పడింది. ప్రమాదవశాత్తు రైతులకు ఎలాంటి గాయాలు లేకుండా బయటపడ్డారు. ఉల్లి పంట పూర్తిగా నేలపాలు అయిందని రైతులు బోరున విలపిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని ఎపి రైతు సంఘం నాయకుడు రంగారెడ్డి డిమాండ్ చేశారు.

చిన్నపాటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు

ప్రజాశక్తి - కర్నూలు కార్పోరేషన్

నగర వీధుల్లో నెలకొన్న చిన్నపాటి సమస్యలను జాప్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని, ప్రజలు ఫిర్యాదు చేసేంత వరకు ఉండొద్దని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలకు సంబంధించి ప్రజల నుండి 19 అర్జీలు వచ్చాయి. వాటన్నింటినీ గడువులోపు పరిష్కరిస్తామని కమిషనర్ అర్జీదారులకు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఆరోగ్యధికారి కె.విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈ సత్యనారాయణ, ఆర్.ఓ. జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్,ఇంజనీర్ల పై చర్యలు తీసుకోవాలి

కలెక్టరేట్ ఎదుట పిపిఎస్ఎస్ ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూల్ నుండి పెద్దపాడు వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతు పనులలో అవకతవకలకు పాల్పడిన కాంట్రాక్టర్, ఇంజనీర్లపై చర్యలు తీసుకోవాలని పట్టణపౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ గాంధీ విగ్రహం సమీపంలో పిపిఎస్-ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎం నాగరాజు అధ్యక్షతన జరిగిన ధర్నాలో రాష్ట్ర నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి , శివారు ప్రాంత కాలనీ అసోసియేషన్ ప్రతినిధి ఎంపి మల్లికార్జున, సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ అన్వర్‌బాష మాట్లాడారు. కర్నూలు నుండి పెద్దపాడు రోడ్డు మరమ్మతుల పనులకు రూ.10 కోట్లకు పైగా నిధులను ఖర్చు పెట్టారన్నారు. కాంట్రాక్టర్ ఈ రోడ్డు మరమ్మతుల పనుల్లో అవకతవకలకు పాల్పడినట్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఆర్అండ్‌బి ఎస్ఇని స్వయంగా వెళ్లి పరిశీలన చేయాలని ఆదేశించారన్నారు. సదరు ఎస్ఇ వెళ్లి రోడ్డు పనులను పరిశీలన చేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. రోడ్డు నిర్మాణ పనుల్లో జరిగిన అవకతవకల్లో కాంట్రాక్టర్‌తో పాటు ఇంజనీర్ల పాత్ర కూడా ఉందన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి సంబంధించిన కాంట్రాక్టర్, ఇంజనీర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని జాయింట్ కలెక్టర్‌ను కోరారు. ధర్నాలో బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.యాకోబు, సివి వర్మ, ఎస్ఆర్ గౌడు, ఎండి యూనుస్, బి.వన్నూరు సాహెబ్, ఎన్ మద్దిలేటి, బి ప్రభాకర్ రెడ్డి, కె. వెంకట నర్సు, ఎస్ అన్వర్ బాష, ఎస్.హుజూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నానుద్దేశించి మాట్లాడతున్న పిపిఎస్ఎస్ నాయకులు ఇ.పుల్లారెడ్డి

సమస్యలు వెనువెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

బాధితుల నుండి వచ్చిన సమస్యలను వెలువెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. రంజిత్‌బాష, బాధితుల నుండి అర్జీలను స్వీకరించి వాటిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ, పోలీస్, అటవీ శాఖ, చేనేత జౌళి శాఖ, రిజిస్ట్రేషన్, డిఎస్‌డిఒ , సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు చూడలేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత శాఖలలాగిన్‌లలో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రీ సర్వేలోని దరఖాస్తులను పరిశీలించాలి

జిల్లాలో ఇటీవల రీ సర్వే నిర్వహించిన గ్రామాల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్‌బాష రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సాయంత్రం జిల్లా కేంద్రం నుండి జిల్లా మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ హౌసింగ్ సంబంధించి పురోగతి సాధించేందుకు దృష్టి సారించాలన్నారు. అపార్ నమోదు ప్రక్రియ కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనుల కల్పనలో కూడా అలసత్వం వహించరాదన్నారు. అధికారులు లక్ష్యాలను చేరుకోవడంలో వెనకంజలో నిలిస్తే కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

సి బెళగల్ : సి బెళగల్ తహాసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఇందుకు ఆయా శాఖా అధికారులు పాల్గొనగా ఆయా గ్రామాల నుండి ఆయా సమస్యల నిమిత్తం ఆరు వినతులు అందుకున్నట్లు పేర్కొన్నారు.ప్రతి సోమవారం నిర్వహించే స్పందనను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి వినతికి పరిస్కారం అందుతుందన్నారు.

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాష, జెసి డాక్టర్ బి.నవ్య

మాట్లాడుతున్న ఆర్‌జెడి సామ్యూల్

మానవత్వ విలువలు పెంపొందించాలి

ఆర్‌జెడి సామ్యూల్

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్ : పాఠశాల స్థాయిలో నుండే విద్యార్థుల్లో మానవత్వం విలువలను పెంపొందించాలని పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి కె.సామ్యూల్ పేర్కొన్నారు. నగర శివారులోని ఓ ప్రైవేటు బిఇడి కళాశాలలో నాయకత్వ లక్షణాల పెంపుపై ఎంఇఒలు, హెచ్‌ఎంలకు రెండో విడత శిక్షణ కార్యక్రమం సోమవారం నుండి ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఆర్జెడి కె సామ్యూల్ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.కల్లూరు ఎంఇఒ శ్రీనివాసులు ఎఎంఒ రఫీ, ఎంఇఒ లు ,హెచ్ ఎం లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విసి డివిఆర్ సాయిగోపాల్, వేదికపై ప్రిన్సిపల్ ఇందిరాశాంతి

క్లస్టర్ వర్సిటీ ఇంటర్ కాలేజ్ పోటీలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు బి. క్యాంపులోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో క్లస్టర్ వర్సిటీ ఇంటర్ కాలేజీ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను వర్సిటీ వైస్ ఛాన్సర్ డివిఆర్ సాయి గోపాల్, రిజిస్ట్రార్ కట్ట వెంకటేశ్వర్లు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదివే కాకుండా ఆటల పోటీల్లో కూడా భాగస్వామ్యం కావాలని కోరారు. వర్సిటీ విద్యార్థులు అంతర్జాతీయ జాతీయ క్రీడా పోటీల్లో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఇందిరా శాంతి ,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా క్లస్టర్ వర్సిటీ విద్యార్థులకు పుస్తక పఠనం ఆవశ్యకతపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కట్ట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకపఠన చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. సిల్వర్ జూబ్లీ కళాశాల గ్రంథాలయాధికారి నాయకంటి మద్దయ్య పాల్గొన్నారు.

ప్రజలు చట్టాలు పట్ల అవగాహన కలిగి వుండాలి

డిఎస్‌పి ఉపేంద్ర బాబు

- సిఐడి ఆధ్వర్యంలో ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టంపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి -ఎమ్మిగనూరు

ప్రజలు భారత రాజ్యాంగం రూపొందించిన చట్టాల పట్ల అవగాహన కలిగి వుండాలని ఎమ్మిగనూరు డిఎస్‌పి ఉపేంద్ర బాబు పేర్కొన్నారు. సోమ వారం ఎమ్మిగనూరు పట్టణంలో కొండవీటి ప్రాంతం నందు వైష్ణవి జూనియర్ కళాశాల నందు క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్ మెంట్ (సిఐడి) , సిఐడి డిఎస్‌పి దైవప్రసాద్ ఆధ్వర్యంలో సిఐడి సిఐలు శివ ప్రసాద్, దస్తగిరి అధ్యక్షతన ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి డిఎస్‌పి ఉపేంద్ర బాబు, ఎమ్మిగనూరు అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ వి.శ్రీనివాసులు, ఎమ్మిగనూరు రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ విక్రమ్ సింహా, గోనెగండ్ల పోలీస్ స్టేషన్ సిఐ ఎ.గంగాధర్, ఎమ్మిగనూరు పట్టణ ఎస్ఐ డాక్టర్ నాయక్‌లు పాల్గొన్నారు. ముందుగా డిఎస్‌పి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. వక్తలు మాట్లాడుతూ మనషులందరు ఒక్కటేనని ఎస్సీఎస్టీల పట్ల వివక్ష, అణిచివేత, అంటరాని తనం, అస్పృశ్యత చూపరాదన్నారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 కు అనుగుణంగా పౌర హక్కుల చట్టం పిసిఆర్1956, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం 1989 ప్రత్యేక హక్కుల్ని కల్పించిందన్నారు. ఎస్సీ,ఎస్టీలపై దాడులు, హత్యలు, మానభంగాలు, అఘాయిత్యాలు, దౌర్జన్యాలు, చేసినా కులం పేరుతో దూషించినా సాంఘిక బహిష్కరణ, దేవాలయ ప్రవేశం అడ్డుకోవడం, హోటల్లో రెండు గ్లాసుల పద్ధతి పాటించడం వంటి నేర పూరితమైన చర్యలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయన్నారు. ఆర్టికల్ 14 ప్రకారం అందరికి సమానత్వపు హక్కు ఉందన్నారు. దళిత నేత కదిరికోట ఆదెన్న రచించిన భారత ఉప ప్రధాని, దళితులు ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర కలిగిన సమతా యోధుడు పుస్తకాన్ని సిఐడి సిఐ శివ ప్రసాద్ సభకు పరిచయం చేశారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్. దేవ సహాయం, కదిరికోట ఆదెన్న, దళిత, బహుజన రచయిత, టీచర్ ఆరేకంటి భాస్కర్‌లు రాజ్యాంగం – హక్కులు గురించి ప్రసంగించారు. న్యాయవాదులు ముగతి నర్సిరెడ్డి,విమల లు చట్టాలు గురించి విద్యార్థులకు వివరించారు. ఎస్సీ, ఎస్టీ హక్కుల పైన, రాజ్యాంగంపైన 20 ప్రశ్నలతో కూడిన పరీక్షల్లో ఆకాశ్, నాయబ్ సైపుల్లా, ఆనంద్, సల్మాభాను అను విద్యార్థులు టాపర్‌గా నిలిచారు. వారికి వైష్ణవ విద్యా సంస్థలు ఛైర్మన్ గడిగే లింగప్ప వైష్ణవి అకాడమీ ఛైర్మన్ విష్ణు ప్రభు భారత రాజ్యాంగ పుస్తకం, మెమెంటోలను బహుమతులుగా అందజేశారు. ఈ కార్య క్రమానికి సంపూర్ణంగా సహకరించిన కళాశాల యాజమాన్యం గడిగే లింగప్పను సిఐడి అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు, సామాజిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి ఉపేంద్రబాబు

వలస బాటలో వ్యవసాయ కూలీలు

- ఉపాధి పనుల కల్పనలు నిర్లక్ష్యం-

ఫోటో- ఆటోలో వలస వెళుతున్న వ్యవసాయ కూలీలు

ప్రజాశక్తి - దేవనకొండ

ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ పనులు ముగియడంతో గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీలకు పనులు దొరక్క పోవడంతో పనుల కోసం ఇతర ప్రాంతాలకు వలస బాట పట్టారు. సోమవారం మండల పరిధిలోని కుంకనూరు, గుమ్మరాళ్ల, మాదాపురం, బంటుపల్లి, బేతపల్లి, దుప్పనగుర్తి గ్రామాల నుండి వందల సంఖ్యలో ఉపాధి పనుల కోసం మూట, ముల్లె సర్దుకుని గుంటూరు, తెలంగాణ ప్రాంతాలకు వలస వెళ్లారు. గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు ఉపాధి పనులు కల్పించాల్సిన బాధ్యత ఉపాధి శాఖ అధికారులపై ఉన్నప్పటికీ నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నారని ప్రజల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లేటప్పుడు చదువుకొనే పిల్లలను సైతం వెంటబెట్టుకొని వెళుతున్నడంతో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గిపోతుంది. అదేవిధంగా విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు సన్నగిల్లుతున్నాయని స్థానికుల నుండి విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఉపాధి పనులు ముమ్మరం చేసి గ్రామాల్లోనే కూలీలకు పనులు దొరికేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఘనంగా శ్రీ భక్త కనకదాసు జయంతి

ప్రజాశక్తి-పత్తికొండ : పత్తికొండ టిడిపి కార్యాలయంలో కురువ కులస్తులు కురవల ఆరాధ్య దైవం భక్త కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కురుబ కురుమల రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్ల శ్రీనివాసులు, మాదాసి కురువ మదారి కురువ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెవెల్ సోమలింగడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిని లోకనాథ్, కెపి బ్రహ్మయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కురువ కులస్తులను గుర్తించి కురువుల ఆరాధ్య దైవం భక్త కనకదాసు జయంతి రాష్ట్ర పండుగలా నిర్వహిస్తున్నారన్నారు. ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం నిర్వహించలేదని, టిడిపి పభుత్వం వచ్చిన కురువల గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా ఒక ఎమ్మెల్యే, రెండు ఎంపీలు ఇచ్చి ఒక మంత్రి పదవి ఇచ్చి కురువలను చైతన్యపరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల చెరువు, కొత్తపల్లి అల్లేప్ప, అగ్రహారం హనుమంతు, క్రాంతి లింగన్న, తిక్క రమేష్ బురుజుల పక్కీరప్ప, చిన్నహుల్తి రంగన్న, ముత్తుకూరు చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -మంత్రాలయం

కురువుల ఆధ్యాత్మిక గురువు భక్త కనకదాసు జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక గీతా ఆశ్రమంలో కురువ సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త కనకదాసు 537 జయంతి వేడుకను పురస్కరించుకుని శ్రీ కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కురువ సంఘం ఉపాధ్యక్షులు వీరేష్ మాట్లాడుతూ మన కురుబల ఆరాధ్యదైవంగా భక్తకనకదాసు అని కొనియాడారు. కుల వివక్ష రూపుమాపడానికి సమాజంలో అసమానతలు రూపుమాపి చైతన్యవంతమైన సమాజాన్ని సత్యవంతమైన సమాజాన్ని నిర్మించడానికి భక్తి మార్గం ద్వారా కీర్తనల ద్వారా కృషి చేశారని పేర్కొన్నారు. పరుల కోసం మానవుని నిత్య కళ్యాణం కోసం భక్త కనకదాసు తన జీవితాన్ని త్యాగం చేశారని ఆయన చేసిన త్యాగం వల్లే ఈరోజు కురుబ సామాజిక వర్గాన్ని గౌరవస్థానంలో నిలబెట్టిందని తెలిపారు. ఆయన వారసులుగా మనం ఈ గౌరవ స్థానాన్ని నిలబెట్టుకుంటూనే భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులై ఉండడం మన బాధ్యత అన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. కోసిగి బీరప్ప స్వామి పూజారి మల్లయ్యస్వామి కృష్ణమూర్తి, జెడేతాయన్న,మూకన్న, గుటాల ఈరన్న, బోడి ఈరన్న, నరసన్న వీరేష్ పాల్గొన్నారు.


పత్తికొండలో భక్తకనక దాసుకు నివాళి అర్పిస్తున్న నాయకులు

సంతమార్కెట్ భవనాలకు రిజర్వేషన్ కేటాయింపు

ప్రజాశక్తి - ఆలూరు

ఆలూరు సంతమార్కెట్ లోని 27 వ్యాపార సముదాయ భవనాలకు ఈ నెల 21న బహిరంగ వేలం వేస్తున్న సంగతి తెలిసిందే. ఈ భవనాలకు రిజర్వేషన్ ప్రకారం వేలం వేసేందుకు ఆలూరు పంచాయితీ కార్యాలయంలో డిఎల్‌పిఒ ఆధ్వర్యంలో ఇఒ ప్రభాకర్, సర్పంచి అరుణదేవి, మీడియా, సిబ్బంది ఆధ్వర్యంలో షాపులకు రిజర్వేషన్ ప్రకారం ఎస్‌సిలకు 5,10,11,27 షాపులు, ఎస్‌టిలకు 17,24, బిసిలకు 2,6,8,12,14,18,22,26 షాపులకు లాటరీ ద్వారా నిర్ణంచారు. ఆయా కేటగిరి కి చెందిన వారు ఆయా షాపులకు మాత్రమే పాట పాడి దక్కించుకోవాలి. మిగిలిన షాపులకు ఎవరైనా పాట అధికంగా పాడి దక్కించుకోవచ్చున్నారు.


మాట్లాడుతున్న ఎంపిడిఒ అల్లాబకాష్

వర్షపు నీటిని ఒడిసి పడదాం

ఎంపిడిఒ అల్లా బకాష్

ప్రజాశక్తి-చిప్పగిరి

వర్షపు నీటిని ఒడిసి పట్టుకొని భావితరాల వారికి నీటి కొరత రాకుండా చూసుకుందామని ఎంపిడిఒ అల్లా బకాష్ విద్యార్థులకు సూచించారు. సోమవారం చిప్పగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆస్పిరేషనల్ బ్లాకు కార్యక్రమం కింద తాగునీరు, పరిసరాలు పారిశుద్ధ్యంపై విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్షితమైన నీటిని తాగడంతో ఏ రోగాలు కూడా దరిచేరవన్నారు. కలుషితమై నీరు తాగడం వల్ల ఎన్నో రోగాల బరిన పడే అవకాశం ఉందన్నారు. మనం నివాసమున్న ప్రాంతాలలో పరిసరాలు పారిశుద్ధ్యంపై ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేస్తూ పరిశుభ్రతగా ఉండేలా చూసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సురక్షితమైన నీటిని అందించడానికి జలజీవన్ పథకం ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి అందించుటకు కృషి చేస్తుందన్నారు. వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకిపోయేలా చూసుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మల్లికార్జునరెడ్డి, ఆస్పిరేషనల్ బ్లాక్ అధికారి నరసింహులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

భక్తుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు

డిప్యూటీ కమిషనర్ విజయరాజు

ప్రజాశక్తి-కౌతాళం

మన రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలలో ఒకటైన శ్రీ నరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి క్షేత్రంలో భక్తుల కోసం ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపడుతున్నట్లు డిప్యూటీ కమిషనర్ విజయరాజు తెలిపారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పూజాది కార్యక్రమాల వేదిక సలహా సూచనల కమిటీ, దేవాదాయ ధర్మాదాయ అనుమతులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి అమావాస్య రోజు లక్షపుష్ప అర్చన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే దంపతులు స్వయంగా లక్షపుష్పాలు తీసుకొని పూజలో పాల్గొనాలని, దేవాలయానికి రూ.11,118 రుసుం చెల్లించాల్సి ఉంటుందన్నారు. దంపతులకు శేష వస్త్రాలు పంచ, చీర, స్వామి వారి ఫోటో, దేవస్థానం బ్యాగులో రెండు లడ్డు ప్రసాదాలు ఇస్తామన్నారు. ప్రతి స్వాతి నక్షత్రం రోజున భక్తులతో సుదర్శన నరసింహ హోమం పూజా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే దంపతులు రూ.15 వందల రుసుం దేవాలయానికి చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇందులో పాల్గొనే భక్తులకు శేష వస్త్రాలతో పాటు రవిక, స్వామివారి ఫోటో దేవస్థానం పేరు ఉన్న బ్యాగులో రెండు లడ్డు ప్రసాదాలు అందజేస్తామన్నారు. ప్రతినెల ఆరుద్ర నక్షత్రం రోజున మృత్యుంజయ సహిత నవగ్రహ రుద్ర హోమం ఏర్పాటుచేసి, దేవాలయానికి రూ.15వందల రుసం చెల్లించిన దంపతులకు ఆ విధంగా ప్రసాదాలు అందజేస్తామన్నారు. దేవస్థానం ప్రాకర మండపంలో ఆశీర్వచన మండపంలో విఐపిలకు ఇతర భక్తులకు సౌకర్యం ఉంటుందన్నారు. వారికి కూడా ప్రసాదాలు ఇస్తామన్నారు. కేవలం రూ.500 రుసం చెల్లించాల్సి ఉంటుందన్నారు.

పట్టణ అభివృద్ధి ఎమ్మెల్యే బివితోనే సాధ్యం

- గుంతల లేని రోడ్లు నిర్మించడమే పభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు పట్టణ అభివృద్ధి ఎమ్మెల్యే బివి. జయనాగేశ్వరరెడ్డి తోనే సాధ్యమవుతుందని టిడిపి నాయకులు బందే నవాజ్ పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే బివి. ఆదేశాలతో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా బందే నవాజ్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయంలో ఎక్కడ చూసినా గుంతల మయంగా కనబడవేనని, దీని ద్వారా ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఎమ్మిగనూరు నియోజవర్గంలో ఎక్కడ కూడా ఒక్క గుంత కనబడకుండా రోడ్లు వేసేందుకు చర్యలు చేపట్టారన్నారు. ముఖ్యంగా కర్నూలు బైపాస్ రోడ్డులోని కర్నూలుకు వెళ్లే రహదారి చాలా అధ్వానంగా ఉండేది దాన్ని ఎమ్మెల్యే ఆదేశాలతో రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి తెలిపారు.

అంగన్వాడి వర్కర్ పార్లపల్లి నాగవేణి మృతి

ప్రజాశక్తి -ఎమ్మిగనూరు

మండల పరిధిలోని పార్లపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడి వర్కర్ నాగవేణి అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) అధ్యక్ష కార్యదర్శులు గోవర్ధనమ్మ, నాగేశ్వరమ్మ, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు గోవిందు, రాముడు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సురేష్ సంతాపం తెలిపారు. సోమవారం గ్రామానికి వెళ్లి నాగవేణి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ సంఘం అండగా ఉంటుందని, ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పైసా వచ్చేటట్లు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మార్పు ఎప్పుడో..?

- శిథిలావస్థలో ఎస్సీ కళాశాల వసతి గృహం

- వేరే భవనంలోకి మార్చడంలో నిర్లక్ష్యం

ప్రజాశక్తి - ఆదోని

౦౦౦హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరుకున్నా అధికారులు మాత్రం విద్యార్థులను మరో చోటుకు మార్చ చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. అధికారులు ఎందుకు అశ్రద్ధ వహిస్తున్నారో అన్న సందేహాలు తల్లిదండ్రుల్లో నెలకొన్నాయి..

ఆదోని పట్టణంలోని పట్టణ శివారులో ఉన్న ఎస్సీ కళాశాల విద్యార్థుల హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఆ భవనంలో ఇంటర్ నుండి డిగ్రీ, పీజీ చదివే 130 మంది విద్యార్థులు ఉన్నారు. భవనం పైకప్పు పెచ్చులూడి పడుతున్నాయని భవనం మార్చాలని ఎస్ఎఫ్ఐ నాయకులు సుదీర్ఘంగా పోరాటం చేశారు. స్పందించిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ హాస్టల్ షిఫ్ట్ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. పట్టణంలోని పోలీస్ కంట్రోల్ రూమ్ వెనకాల హాస్టల్ భవనం ప్రస్తుతము నిరుపయోగంగా ఉంది. ఆ భవనంలో న్యాక్ సెంటర్ నిర్వాహణ ఉండేది. ఎస్ఎఫ్ఐ నాయకుల వినతి మేరకు సబ్ కలెక్టర్ చొరవ తీసుకొని ఖాళీగా ఉన్న భవనాన్ని అప్పగించాలని నాక్ సెంటర్ నిర్వాహకులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆ భవనం ఖాళీ చేసి ఏఎస్‌డబ్ల్యూఓకు అప్పగించారు. అయినా భవనంలోకి విద్యార్థులను మార్చడంలో ఎందుకు అశ్రద్ధ వహిస్తున్నారు అన్న సందేహాలు కలుగుతున్నాయి. ఆ భవనం సముదాయంలో మరో భవనంలో బాయ్స్ హాస్టల్ కొనసాగుతోంది. అక్కడ నీరు, మరుగుదొడ్ల సదుపాయము ఉంది, భవనం మార్చాలని, అనుకూలంగా ఉంటుందని విద్యార్థులు కూడా కోరుతున్నారు.

అధికారులకు ఫిర్యాదు చేస్తాం

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు

ఎస్సీ కళాశాల విద్యార్థులను మరో భవనం లోకి మార్చాలని సబ్ కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినా ఎస్సీ వెల్ఫేర్ అధికారులు మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న భవనంలో అక్కడ విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే భవనంలోకి విద్యార్థులను మార్చ నిపక్షంలో మరోసారి కలెక్ట రుకు ఫిర్యాదు చేస్తాం. అధి కారులు ఇప్పటికైనా స్పందించాలి.

ప్రతి వ్యక్తికి జీవిత బీమా అవసరం

బ్రాంచ్ మేనేజర్ పులి నాయక్

- మూడు నూతన పాలసీలు ప్రారంభం

ప్రజాశక్తి -ఎమ్మిగనూరు

ప్రతి వ్యక్తికి జీవిత బీమా అవసరమని బ్రాంచ్ మేనేజర్ పులినాయక్ పేర్కొన్నారు. సోమవారం ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో ఎల్ఐసి పిల్లల కోసం జీవన్ తరుణ్, పెద్దల కోసం న్యూ మనీ బ్యాక్ పాలసీ, బీమాశ్రీ అనే పాలసీలు నూతనంగా ప్రారంభించారు. నూతనంగా ప్రారంభించిన పాలసీలకు యాక్సిడెంట్ రైడర్‌తో పాటు, యాక్సిడెంట్ డిజెబుల్ రైడర్ కూడా అందుబాటులోకి తీసుకు వచ్చిందని అన్నారు. ప్రతి వ్యక్తి తీసుకొని తమ కుటుంబాలను సంరక్షించుకోవాలన్నారు. ఏజెంట్లు మరో నాలుగు నెలల కాలంలో ఆర్థిక సంవత్సరం ముగియనున్నదని, ప్రజల్లోకి కొత్త పాలసీలను వాటిలో కొత్తగా వచ్చిన మార్పును తీసుకుపోయి మంచి వ్యాపారాన్ని తీసుకురావాలన్నారు. అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సంతోష్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ అధికారులు మహేష్ కుమార్, ఇందిరా, ప్రతాప్, సిబ్బంది రఘునాథ్ గౌడ్, వెంకటేశ్వర్లు, గోవర్ధన్, మురళీకృష్ణ, హంపయ్య, రాము, బ్రహ్మానంద రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, మల్లికార్జున, వీరారెడ్డి శ్రీ వాణి వినయ్ కుమార్ వెంకటేష్ ఏజెంట్లు నరసింహులు , గురురాజ్, మధు దేవేంద్రమూర్తి పాల్గొన్నారు.

దేవర సినిమా ఆదోనిలో అరుదైన రికార్డు

ప్రజాశక్తి- ఆదోని

ఆదోని సినీ చరిత్రలో దేవర సినిమా అరుదైన రికార్డు సాధించిందని ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ రాష్ట్ర కన్వీనర్ ముజ్జీ మహమ్మద్ తెలిపారు. 50 రోజులు దేవర చలనచిత్రం పూర్తి చేసుకున్న సందర్భంగా సత్యం థియేటర్ కాంప్లెక్స్ లో కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ కర్ణాటక రాష్ట్ర కన్వీనర్ బసవరాజు, టిడిపి బీసీ సెల్ ప్రచార కార్యదర్శి తిమ్మప్ప, నందమూరి కళ్యాణ్ రామ్ ఫ్యాన్స్ రాష్ట్ర కన్వీనర్ గోనబావి గోపాల్ హాజరయ్యారు.అంతకుముందు బానసంచా పేలుస్తూ థియేటర్ నిర్వాహకులకు షీల్డ్ బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు సత్యం థియేటర్లో దేవర సినిమా 50 రోజులు పూర్తి చేసుకుందన్నారు. ఇప్పటివరకు రూ .కోటి రూపాయలు కలెక్షన్ సాధించిన ఏకైక సినిమా దేవర నిలిచిందని కొనియాడారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఎన్‌టిఆర్ సేవా సమితి నాయకులు చాంద్‌బాష, నాగరాజు ,నవీన్ తదితరులు ఉన్నారు.

ఆదోనిలో దేవర సినిమా 50 రోజుల సంబరాలలో అభిమానులు

IN THE COURT OF THE II ADDL. DISTRICT JUDGE KURNOOL AT ADONI

I.A. No. 82/2024 in O.S. No.8/2022

K. Ravi Kumar & Another ....Petitioners

Vs.

P Boya Lakshmi died by LR.s
Boya Useni & others ..... Respondents

NOTICE TO THE RESPODENTS

To
2. Boya Useni S/o Not Known, Agriculturist, R/o Hanumapuram village, Peddakadubur Mandal Kurnool Dist.
3. Boya Manohar S/o Boya Useni, Agriculturist, R/o Hanumapuram village, Peddakadubur Mandal Kurnool Dist.
4. Boya Mangamma D/o Boya Useni, Agriculturist, R/o Hanumapuram village, Peddakadubur Mandal Kurnool Dist.

Whereas the above named petitioner filed the above petition under Order 22 Rule 9 of CPC to set aside the abetment order in filing the L.R application of the deceased defendant. Hence you are hereby required to appear before this court On **27.11.2024** at 10.30 AM in person or through an advocate and answer the said petition, otherwise the matter will be decided exparte.

(By court Order)

G. Guru Prasad,
B. Adisheshappa,
Advocates,
H.No.5/745, M.S Nagar
Yemmiganur 518 360
Kurnool Dist.
Cell No.9885965252

IN THE COURT OF THE II ADDL. DISTRICT JUDGE KURNOOL AT ADONI

I.A. No. 83/2024 in O.S. No.8/2022

K. Ravi Kumar & Another ....Petitioners

Vs.

P Boya Lakshmi died by LR.s
Boya Useni & others ..... Respondents

NOTICE TO THE RESPODENTS

To
2. Boya Useni S/o Not Known, Agriculturist, R/o Hanumapuram village, Peddakadubur Mandal Kurnool Dist.
3. Boya Manohar S/o Boya Useni, Agriculturist, R/o Hanumapuram village, Peddakadubur Mandal Kurnool Dist.
4. Boya Mangamma D/o Boya Useni, Agriculturist, R/o Hanumapuram village, Peddakadubur Mandal Kurnool Dist.

Whereas the above named petitioner filed the above petition under Order 22 Rule 4 of CPC to bring you as legal heirs of the deceased defendant. Hence you are hereby required to appear before this court On **27.11.2024** at 10.30 AM in person or through an advocate and answer the said petition, otherwise the matter will be decided exparte.

(By court Order)

G. Guru Prasad,
B. Adisheshappa,
Advocates,
H.No.5/745, M.S Nagar
Yemmiganur 518 360
Kurnool Dist.
Cell No.9885965252

మహారాజశ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S.No.651/2024

పి.క్రిష్ణమూర్తి. ...వాది

-Vs-

G. వెంకటరాముడు తండ్రి లేటు
G. నడిపి రాముడు, వ్యాపారం,
ఇంటి నెం.4-79, పెద్దపాడు (గ్రామం & పోస్టు),
కల్లూరు (మండలం), కర్నూలు (జిల్లా). ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పై నెంబర్ దావాలో వాది, ప్రతివాది నుండి దావా మొత్తము రూ॥ 4,29,482.00, ముందు వడ్డీ, కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న 28-11-2024 తేదిన పగలు 10.30 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలయును. లేనియెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

ఎస్.ఎం. చాంద్‌బాషా,
వాదిపరం అడ్వకేటు, కర్నూలు.

IN THE COURT OF THE II ADDL. DISTRICT JUDGE KURNOOL AT ADONI

I.A. No. 81/2024 in O.S. No.8/2022

K. Ravi Kumar & Another ....Petitioners

Vs.

P Boya Lakshmi died by LR.s
Boya Useni & others ..... Respondents

NOTICE TO THE RESPODENTS

To
2. Boya Useni S/o Not Known, Agriculturist, R/o Hanumapuram village, Peddakadubur Mandal Kurnool Dist.
3. Boya Manohar S/o Boya Useni, Agriculturist, R/o Hanumapuram village, Peddakadubur Mandal Kurnool Dist.
4. Boya Mangamma D/o Boya Useni, Agriculturist, R/o Hanumapuram village, Peddakadubur Mandal Kurnool Dist.

Whereas the above named petitioner filed the above petition under Section 5 of Limitation Act to condone the delay in filing the L.R application of the deceased defendant. Hence you are hereby required to appear before this court On **27.11.2024** at 10.30 AM in person or through an advocate and answer the said petition, otherwise the matter will be decided exparte.

(By court Order)

G. Guru Prasad,
B. Adisheshappa,
Advocates,
H.No.5/745, M.S Nagar
Yemmiganur 518 360
Kurnool Dist.
Cell No.9885965252

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు
(సీనియర్ డివిజన్) : ఆదోని

S.O.No.651/2024

Between :
బి.ఖాజా జేసుధరాజ్ తండ్రి లేట్ బి.ఇద్రూస్‌సాబ్,
వయస్సు 48 సం॥, ముస్లిం, ఇంటి నెం.12/397,
బి.ఎన్.టాకీస్ రోడ్, ఆదోని - 518301,
కర్నూలు జిల్లా. ...పిటీషనర్

V/s

1) The Divisional manager LIC Of India, Kadapa. A.P
2) The Branch Manager, LIC of India near RTC Bus Stan, Adoni - 518301, Kurnool Dist. ...రెస్పాండెంట్స్

జనరల్ నోటీసు టు పబ్లిక్

To

జనరల్ నోటీసు టు పబ్లిక్ ఆదోని

ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయడమేమనగా పై తెలిపిన పిటిషనర్ తండ్రి గారికి నలుగురు కుమారులు 1) బి.ఖాజా జేసుధరాజ్ 0 పటిషనర్ (2) ఖజా ఖుతుబుద్దిన్ (3) షర్‌వుద్దీన్ (4) బి.ఖజా మోయిన్‌ద్దీన్ వీరిలో బి.షర్‌వుద్దీన్ బి.ఖుతుబుదీన్ చాలా ఎళ్ళ క్రితం చనిపోయారు. తేది:16/10/2019న ఆనారోగ్యంతో బి.ఖాజామోయినుద్దీన్ మరణంచినాడు ఇతనికి విహహం కాలేదు ఇతను బ్రతికున్న కాలంలో రెండు ఎల్.ఐ.సి పాలసీలు నెం.657150649 మరియు 657150841 గా కలవు. మరణించిన బి.ఖాజామోయి నుద్దిన్ కు వివాహం కానందున సోదరుడైన పిటిషనర్ బి.ఖాజా జేసుధరాజ్ వారుసుడిగా పరిగణించబడుతు సదరు బి.ఖజా మోయినుద్దిన్ పేరిటవున్న రెండు ఎల్.ఐ.సి. పాలసీలను క్లయిమ్ చేసుకొనుటకు గాను సదరు కోర్టులో పిటిషనర్ ఎస్.ఓ.పి దావా దాఖలుచేసియున్నాడు. కావున పై మొత్తమును పిటిషనర్ తీసుకొనుటకు పై కోర్టులో సెక్సెషన్ సిర్టిఫికేట్ (Succession Certificate) కొరకు అర్జీ దాఖలు చేసినారు. ఇందుకగాను ఎవరికైన ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టు ముందు తేది 03/01/2025 ఉదయం 10.30 గంటలకు పై కోర్టు ముందు స్వంతంగ గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపవచ్చును. ఎవరు హాజరు కాని యెడల పై కోర్టు వారు కేసును పిటిషనర్ పరముగా తీర్మాణం చేయుదురు.

SCHEDULE

Two LiC Policies of the deceased B.Khaja Moinuddin i.e 1st polices No.657150649 for 2,50,000 and 2nd policy No. 657150841 for Rs.1,10,000 lying in the office of the 2nd Respondent i.e the total amount of Rs.3,60,000/- in the name of the deceased B.Khaja moinuddin S/o Late Idrus sab of adoni the said two LIC Policies Claiming form LIC Adoni Branch.

(కోర్టు వారి ఆర్డర్ మేరకు)

వాయిదా తేది : 03/01/2025

M.Md Ismail
పిటిషనర్ తరపు వకీలు,
ఆదోని - 518301